RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 187 | ఆగస్టు 07 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 187 | August 07 Fryday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఆగస్టు 15న ల్యామినేటెడ్ రేషన్ కార్డుల పంపిణీ

తెలంగాణలో 1.05 కోట్ల కొత్త కార్డులు 2

# విజయవంతంగా అగ్ని-4

## బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

### భారత్ మరో ఘనత



**భువనేశ్వర్ జనసంఘర్షణ**

భారతదేశం తన వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ మరో కీలక మైలురాయిని చేరుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని-4'ను గురువారం ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటీగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. భారత రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రయోగ పరీక్షల్లో క్షిపణికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలు పూర్తిస్థాయిలో సాధించబడ్డాయి. రక్షణ రంగంలో దేశం సాధిస్తున్న స్వయంసమృద్ధికి, వ్యూహాత్మక రక్షణ విభాగానికి ఈ ప్రయోగం కీలక బలగంగా నిలవనుంది. సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న అత్యంత సంక్లిష్టమైన లక్ష్యాలను కూడా ఖచ్చితత్వంతో ఛేదించగల సామర్థ్యం అగ్ని-4 క్షిపణి సొంతం.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

### ఒడిశా నైనీ గని నుంచి తొలి బొగ్గు రైలు తెలంగాణకు చేరిక

**హైదరాబాద్ జనసంఘర్షణ**

సింగరేణి కాలరీస్ 136 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశాలోని సింగరేణికి చెందిన నైనీ బొగ్గు గని నుంచి బయలుదేరిన తొలి బొగ్గు రైలు, 1,131 కిలోమీటర్లు ప్రయాణించి మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకుంది. తెలంగాణ సరిహద్దులు దాటి మరో రాష్ట్రంలో ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తి సాధించి, సొంత థర్మల్ విద్యుత్ కేంద్రానికి రవాణా చేయడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి. 59 బాక్స్ వ్యాగన్లలో దాదాపు 4,000 టన్నుల అత్యుత్తమ 'జీ-10' గ్రేడ్ నాణ్యమైన బొగ్గు రవాణా కాగా, జైపూర్ కేంద్రానికి చేరుకున్న రైలుకు సింగరేణి ఉన్నతాధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ చారిత్రాత్మక విజయంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం



పూర్తి సహకారం అందించడం వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. 2015 ఆగస్టు 13న కేంద్రం కేటాయించిన ఈ నైనీ కోల్ బ్లాక్ అనుకూల అనుమతులు

➤ మిగతా 2వ పేజిలో..

➤ మిగతా 2వ పేజిలో..

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2

# 2021 నుంచి ప్రధాని మోదీ విదేశీ

## ప్రయాణాల ఖర్చు రూ.550 కోట్లకుపైనే

### పార్లమెంట్‌లో విదేశాంగ శాఖ వెల్లడి

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల వ్యయానికి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ రాజ్యసభలో అధికారికంగా వెల్లడించింది. 2021 నుంచి ఇప్పటివరకు ప్రధాని విదేశీ ప్రయాణాల కోసం రూ.550 కోట్లకుపైగా ఖర్చయిందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఇందులో భాగంగా 2025లో మాత్రమే మొత్తం 23 దేశాలలో పర్యటించగా, దానికోసం సుమారు రూ.187 కోట్లు వ్యయమైనట్లు పేర్కొన్నారు. ఇక ప్రస్తుతం ఉన్న ఏడాదిలో (2026) ఇప్పటివరకు జరిగిన విదేశీ పర్యటనలకు రూ.74.58 కోట్లు ఖర్చయ్యాయని, జులై నెలలో ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనలు కూడా ఇందులో భాగమేనని వివరించారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ప్రధాని పర్యటనల ఖర్చు 2021లో రూ.36 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, మరియు 2024లో రూ.109 కోట్లుగా నమోదైంది.

➤ మిగతా 2వ పేజిలో..

# డిజిటల్ చెల్లింపుపై

## చార్జీలు వసూలు

### లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

డిజిటల్ చెల్లింపులపై ఛార్జీల వసూలుకు లోక్‌సభ ఆమోదం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)తో సహా పలు డిజిటల్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించేందుకు వీలు కల్పించే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007'లో ప్రతిపాదించిన సవరణల ద్వారా బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు (పీఎస్పీలు) కొన్ని రకాల ఎలక్ట్రానిక్ లావాదేవీలపై రుసుములు వసూలు చేసే వెసులుబాటు పొందనున్నాయి. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేసే చెల్లింపు విధానాలకు ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎమ్‌డీఆర్) వసూలు చేయకూడదనే నిషేధాత్మక నిబంధన అమలులో ఉండగా, దానికి స్వస్తి పలుకుతూ ఈ ప్రతిపాదనలు తీసుకొచ్చారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, మౌలిక సదుపాయాల భాగస్వాములకు స్థిరమైన రాబడి మార్గాన్ని ఏర్పరచి, సాంకేతిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, సాధారణ వినియోగదారులు, చిన్న వ్యాపారులపై భారం పడకుండా నామమాత్రపు రుసుములను మాత్రమే పరిశీలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో చర్చ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది. ఈ చట్ట సవరణల ఆధారంగా కేంద్ర

# విజయవంతంగా అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

**మొదటిపేజీ తరువాయి..** అగ్ని శ్రేణికి చెందిన క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఎంతో ప్రాధాన్యత కలిగినవి. ఈ ప్రయోగం ద్వారా భారత సైనిక దళాల సద్ధత, అణ్వాయుధ ప్రతిరోధక సామర్థ్యం మరింత పటిష్టమైందని రక్షణ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. పరిధి, సాంకేతికత పరంగా నిరంతరం పటిష్టం చేస్తున్న ఈ క్షిపణి పరీక్షలు దేశభద్రతలో కీలక భూమిక పోషిస్తున్నాయి.

# 2021 నుంచి ప్రధాని మోదీ విదేశీ ప్రయాణాల ఖర్చు రూ.550 కోట్లకుపైనే

**మొదటిపేజీ తరువాయి..** గతేడాది పర్యటించిన దేశాల్లో ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా రూ.25 కోట్లు కాగా, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు, సౌదీ అరేబియాకు రూ.15 కోట్లు, బ్రెజిల్‌కు రూ.17 కోట్లు, చైనా పర్యటనకు రూ.10 కోట్లు, బ్రిటన్‌కు రూ.9 కోట్లు ఖర్చయ్యాయని కేంద్రం ప్రకటించింది. ప్రపంచంలోని వివిధ దేశాలతో ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి, భాగస్వామ్యాలను పటిష్టం చేయడానికి ప్రధాని ఉన్నత స్థాయి పర్యటనలు ఎంతగానో దోహదపడతాయని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. 2021 ఏప్రిల్ నుండి 2025 డిసెంబర్ మధ్యకాలంలో చేపట్టిన ఈ విదేశీ పర్యటనల్లో కుదుర్చుకున్న పలు కీలక అవగాహన ఒప్పందాలు ఫలితంగా దేశానికి దాదాపు 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ.31.69 లక్షల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పర్యటనల వ్యయంతో పోలిస్తే, ప్రధాని విదేశీ ప్రయాణాలపై ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయికి దాదాపు రూ.66 వేల విలువైన విదేశీ పెట్టుబడులు దేశంలోకి వచ్చాయని అధికారిక గణాంకాలు పేర్కొంటున్నాయి.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

**మొదటిపేజీ తరువాయి..** రాక దీర్ఘకాలంగా నిలిచిపోగా, భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటించి అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపి చిక్కుముడులు విప్పారు. దాని ఫలితంగానే 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తి వర్చువల్ విధానంలో ప్రారంభమై, తాజాగా ఇక్కడికి సరఫరా మొదలైంది. నైనీ గని 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఏడాదికి దాదాపు ఒక కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి లక్ష్యంతో, 36 ఏళ్ల జీవితకాలంతో పని చేయనుంది. నైనీ నుంచి క్రమం తప్పకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా కావడం వల్ల మంచిర్యాల థర్మల్ ప్లాంట్‌లో ఇంధన కొరత తీరి, రాష్ట్ర విద్యుత్ రంగానికి మహర్దశ పడుతుందని అధికారులు వెల్లడించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌తో పాటు గృహ, పారిశ్రామిక అవసరాలకు ఎలాంటి ఆటంకం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ పరిణామం మరింత బలాన్ని చేకూర్చనుంది.

## జొన్న రైతులకు శుభవార్త

### రూ. 994 కోట్ల బకాయిలు బ్యాంకు ఖాతాల్లో జమ

**హైదరాబాద్, ఆగస్ట్6 :** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించారు. జొన్న పంట కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన రూ. 994 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ధాన్యం, పంటల కొనుగోలు విధానం వేగవంతంగా, పారదర్శకంగా సాగుతోందని, ఇది మొత్తం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకం చేసేందుకు రూపొందించిన 'తెలంగాణ ఎరువుల యాప్' విజయవంతం కావడంతో, దాని ప్రమాణాల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం 'ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాఫ్' (ఈఈ÷ూ) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నూతన ఎరువుల పంపిణీ విధానాన్ని నేటి నుంచి మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, అవగాహన అందించాలని ఆదేశించారు. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇదే సమావేశంలో చేనేత రంగానికి సరికొత్త సాంకేతికతను జోడించేలా నిర్వహించిన హ్యాండ్లూమ్ హ్యాకథాన్ లో విజేతగా నిలిచిన ప్రతిభావంతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుల నైపుణ్యానికి సాంకేతికత తోడైతే మార్కెటింగ్ రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయ రంగం బలోపేతమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# బయోగ్యాస్ ఉత్పత్తికి విప్లవాత్మక ప్రోత్సాహం: రూ.23,731 కోట్లతో 'గోబర్ధన్' పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో దేశీయ ఇంధన రంగాన్ని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా ప్రోత్సహించే లక్ష్యంతో రూ.23,731 కోట్ల భారీ అంచనా వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-36 వరకు పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా అమలు చేయనుంది.

ఈ పథకం ద్వారా వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ మరియు ఇతర సేంద్రీయ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించి కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని వేగవంతం చేస్తారు. ప్రస్తుతం ఉన్న దేశీయ సీబీజీ ఉత్పత్తిని దాదాపు పది రెట్లకు పెంచడమే ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రులు వెల్లడించారు. దీనివల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకునే సహజవాయువు పై ఆధారపడటం తగ్గి, దేశీయ ఇంధన భద్రత మరింత పటిష్టమవుతుంది. అంతేకాకుండా, వ్యర్థాల నిర్వహణ సులభతరం కావడంతో పాటు రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు మరియు సహకార సంఘాలకు సరికొత్త ఆదాయ మార్గాలు అందుబాటులోకి వస్తాయి.

దీంతో పాటు రవాణా రంగానికి సంబంధించి అస్సాం రాష్ట్రంలో రూ.8,970 కోట్ల అంచనా వ్యయంతో అత్యంత కీలకమైన నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రతిపాదనకు కూడా కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

# ఆగస్టు 15న ల్యామినేటెడ్ రేషన్ కార్డుల పంపిణీ

### తెలంగాణలో 1.05 కోట్ల కొత్త కార్డులు



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా నూతన పిడిఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల నూతన, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందజేయనున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా సంగారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ మొదలుకానుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నియోజకవర్గాల వారీగా ఈ వేడుకలు జరుగుతాయి. కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రతి నియోజకవర్గ పర్యవేక్షణ బాధ్యతలను ఆర్డీవోలకు అప్పగించారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పంపిణీ చేపట్టనున్నారు. కార్డుల సేకరణ కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేదికల వద్ద తాగునీరు సహా ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ ప్రక్రియ ముగిసిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

### అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు. ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది. 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల

# ఆగస్టు 15న కొత్త ఆసరా పెన్షన్లు

- ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలబడుతుందని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారు.

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ సామాజిక భద్రతా పథకంలో భాగంగా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ఆర్థిక సాయం అందుతోంది. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ.4,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరిని ఈ పరిధిలోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి, రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్ధిదారులకు డిజిటల్ మ్యాప్‌తో కూడిన భూమి హక్కు పత్రాలను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎలాంటి అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. వీటితో పాటు మరో రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు, రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పొంగులేటి భరోసా ఇచ్చారు.

## కృష్ణా నీటి వాటాలను తేల్చండి

### బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన ఎపి

**అమరావతి :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేందుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ, తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

### వేగంగా కారు డివైదర్‌నుఢీకొనడంతో ప్రమాదం

**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళ్తుండగా.. ఝాన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జ య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు

# సీఎంఆర్ అక్రమాలపై తెలంగాణ రక్షణ సేన ఆగ్రహం..

**అన్ని రైస్ మిల్లుల్లో విజిలెన్స్ దాడులు జరపాలని డిమాండ్**

కరీంనగర్,/ ఆగస్టు 6/( జన సంఘర్షణ)

రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్న సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) బియ్యం అక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. చిన్న, మధ్యతరహా రైస్ మిల్లులనే లక్ష్యంగా చేసుకుని విజిలెన్స్ దాడులు నిర్వహించడం కాకుండా, జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల్లో సమగ్ర తనిఖీలు చేపట్టాలని కోరింది. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రభావశీల రైస్ మిల్లర్లు, కొందరు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా మళ్లిస్తున్నారని ఆరోపించారు. సీఎంఆర్ బియ్యం అక్రమాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన బకాయిలు, 25 శాతం పెనాల్టీ అమలు చేయకపోవడం, బ్యాంకు గ్యారంటీ నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణకు ఆదేశించాలని ఆయన కోరారు. అక్రమ స్టాక్ షిఫ్టింగ్‌లు, రికార్డుల తారుమారుపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, వాటిని త్వరలో ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానులకు అధికారులు ఘాటుగా హెచ్చరిక జారీ చేశారు.. సీఎంఆర్ బియ్యం నిల్వలు, రికార్డులు, ప్రభుత్వ నిబంధనల అమలులో ఏవైనా అక్రమాలు వెలుగులోకి వస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రాజకీయ ప్రభావాలకు అతీతంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి అంకం శివరాణి, జిల్లా నాయకులు రంగరవేణి లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, కుతాడి శ్రీనివాస్, గర్షకుర్తి విద్యాసాగర్, నూతి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్న సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) బియ్యం అక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. చిన్న, మధ్యతరహా రైస్ మిల్లులనే లక్ష్యంగా చేసుకుని విజిలెన్స్ దాడులు నిర్వహించడం కాకుండా, జిల్లాలోని అన్ని రైస్ మిల్లుల్లో సమగ్ర తనిఖీలు చేపట్టాలని కోరింది. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రభావశీల రైస్ మిల్లర్లు, కొందరు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా మళ్లిస్తున్నారని ఆరోపించారు. సీఎంఆర్ బియ్యం అక్రమాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన బకాయిలు, 25 శాతం పెనాల్టీ అమలు చేయకపోవడం, బ్యాంకు గ్యారంటీ నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణకు ఆదేశించాలని ఆయన కోరారు. అక్రమ స్టాక్ షిఫ్టింగ్‌లు, రికార్డుల తారుమారుపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, వాటిని త్వరలో ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానులకు అధికారులు ఘాటుగా హెచ్చరిక జారీ చేశారు. సీఎంఆర్ బియ్యం నిల్వలు, రికార్డులు, ప్రభుత్వ నిబంధనల అమలులో ఏవైనా అక్రమాలు వెలుగులోకి వస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రాజకీయ ప్రభావాలకు అతీతంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి అంకం శివరాణి, జిల్లా నాయకులు రంగరవేణి లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, కుతాడి శ్రీనివాస్, గర్షకుర్తి విద్యాసాగర్, నూతి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీపీవో..

**అధికారులకు గట్టి హెచ్చరిక!**

జగిత్యాల జిల్లా,/ ఆగస్టు 6/(జన సంఘర్షణ)

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామపాలన అధికారి (జీపీవో) మాతే రాజేశ్ రూ.5 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. అనంతరం అధికారులు అతడిని అరెస్టు చేశారు. కథలాపూర్ మండలం దంపేట గ్రామానికి చెందిన రాజేశ్ ప్రస్తుతం ఆత్మకూర్ గ్రామంలో జీపీవోగా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పట్టా పాస్‌బుక్‌లో పేరు సవరణ కోసం దరఖాస్తు చేయగా, విచారణ నివేదికను రెవెన్యూ అధికారికి పంపేందుకు రూ.5 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం లంచం తీసుకుంటున్న సమయంలో కరీంనగర్ యూనిట్ ఏసీబీ అధికారులు వల పన్ని రాజేశ్‌ను పట్టుకుని అరెస్టు చేశారు.

**లంచం ఇవ్వొద్దు - ఏసీబీకి సమాచారం ఇవ్వండి**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారి లేదా ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, భయపడకుండా వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. టోల్‌ఫ్రీ నంబర్: 1064....వాట్సాప్ నంబర్: 9440446106. ఏసీబీ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.....

**ప్రజలకు సందేశం**



లంచం ఇవ్వడం కూడా నేరమే... లంచం తీసుకోవడం మరింత పెద్ద నేరం. ప్రజల సహకారంతోనే అవినీతిని అరికట్టవచ్చు. నిజాయితీగా సేవ చేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడితే చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు. ఈ ఘటన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి గట్టి హెచ్చరికగా నిలవాలి.

# కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

కోటగిరి/ఆగస్టు 6/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు భావితరాలకు చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. డిప్యూటీ ఎమ్మార్వో మధు మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. సమాజం పట్ల నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావం, తెలంగాణ పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సునీల్, సంధ్య, భీమ్రావు, మనోజ్, జీపీఓ విఠల్, రవి, నవీన్, అర్జున్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన




జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడిగా ప్రొఫెసర్ జయశంకర్‌ను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని అధికారులు, సిబ్బంది పిలుపునిచ్చారు.

# దహన సంస్కారాలకు చేయూత..

**బీద కుటుంబానికి రూ.16 వేలు, 50 కిలోల బియ్యం అందజేత**

పోతంగల్/ఆగస్టు6/(జన సంఘర్షణ)



పెంటకుర్దు గ్రామానికి చెందిన సుజాత మృతి చెందింది. ఆర్థిక ఇబ్బందులతో దహన సంస్కారాలు నిర్వహించలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబం గురించి లింగాపూర్ గ్రామానికి చెందిన నీరడి సందీప్ తెలుసుకుని, సమాజసేవకుడు డాక్టర్ రమేష్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన డాక్టర్ రమేష్ తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విరాళాలు సేకరించి, మొత్తం రూ.16,000 నగదుతో పాటు 50 కిలోల బియ్యం సమీకరించారు. అనంతరం లింగాపూర్ గ్రామంలో సుజాతకు ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేత్రి కిరణ్, నీరడి సందీప్, గంగాధర్, బి. కిరణ్‌తో పాటు గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి అందించిన ఈ సహాయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినివ్వాలని అభినందించారు.




# బీర్కూర్ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు


బీర్కూర్/ఆగస్టు6/(జన సంఘర్షణ)



2018లో బీర్కూర్‌లో జరిగిన వడ్ల మారుతి హత్య కేసులో నిందితులు వడ్ల గజానంద్, వడ్ల సాయిలకు కోర్టు జీవిత ఖైదు విధించింది. కుటుంబ ఆస్తి వివాదమే ఈ హత్యకు కారణమని దర్యాప్తులో తేలింది. అలాగే నిందితులకు ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా కూడా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ తీర్పు సమాజానికి స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ఆస్తి, కుటుంబ కలహాలు లేదా వ్యక్తిగత విభేదాల పేరుతో చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన శిక్షలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎలాంటి వివాదాలైనా చట్టబద్ధ మార్గంలోనే పరిష్కరించుకోవాలని, నేరాలకు పాల్పడిన వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టదని స్పష్టం చేశారు.

## అనాథలైన పసి హృదయాలు.. ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిది

కామారెడ్డి జిల్లా,/ఆగస్టు 6/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం అంచనూరు గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తోంది. కుటుంబ కలహాల నేపథ్యంలో గత నెల 16న తల్లి మౌనిక ఆత్మహత్య చేసుకోగా, ఆ దుఃఖాన్ని తట్టుకోలేక భర్త సందీప్ కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదంతో వారి ముగ్గురు చిన్నారులు ఆరాధ్య (4), అద్వైత్ (ఒకటిన్నర సంవత్సరం), అద్విత్ (ఒకటిన్నర సంవత్సరం) అనాథలుగా మిగిలిపోయారు. ప్రతిరోజూ తమతో ఉండే అమ్మానాన్నలు ఇక లేరనే విషయం కూడా తెలియని ఆ పసి హృదయాలు అందరినీ కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత కోల్పోయిన ఈ చిన్నారులకు ఇప్పుడు సమాజమే అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్క కుటుంబం కోల్పోయింది ముగ్గురు చిన్నారులు కాదు... ముగ్గురు చిన్నారులు కోల్పోయింది ఒక ప్రపంచాన్ని. వారి జీవితాల్లో మళ్లీ వెలుగు నింపేందుకు మనందరం చేతనైన సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనం అవుతుంది.

## ఎం.పి.యు.పి.ఎస్. అంబం (ఆర్) పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ


రుద్రూర్ /ఆగస్టు 6/(జన సంఘర్షణ)



డిస్ట్రిక్ట్ 320 దీ, రీజియన్-1, జోన్-3 పరిధిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ డైమండ్ (డిస్ట్రిక్ట్ 320 ఇ, జోన్--3, రీజియన్--ధ్రీదీ) సహకారంతో అంబం (ఆర్) ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రుద్రూర్ ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు రాము సెట్ విద్యార్థులకు విద్యే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రుద్రూర్ సర్పంచ్ సునీత చంద్రశేఖర్, అంబం (ఆర్) సర్పంచ్ కూర్లేపు గంగాధర్, ఉపసర్పంచ్ రేపల్లె సాయి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బడే రాముతో పాటు గ్రామ పెద్దలు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు కొనియాడారు. కార్యక్రమం అనంతరం పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ గురుకులాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల

**డెమోకు సిద్ధం అవ్వండి!**




తెలంగాణ:.... 2026-27 విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమ గురుకుల అప్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయాలనుకునే అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జతచేసి 07-08-2026 ఉదయం 10:00 గంటలకు నిర్వహించే డెమోకు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టాలని ఆశిస్తున్న యువతకు ఇది మంచి అవకాశం. ఆసక్తి గల అభ్యర్థులు ఆలస్యం చేయకుండా అవసరమైన అన్ని పత్రాలతో సిద్ధంగా ఉండండి.

**ముఖ్యాంశాలు:**

- 1పోస్టులు: గెస్ట్ ఫ్యాకల్టీ
- 2విద్యా సంవత్సరం: 2026--27
- 3 సంస్థ: గిరిజన సంక్షేమ గురుకుల అప్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలలు
- 4 డెమో తేదీ: 07-08-2026
- 5 సమయం: ఉదయం 10:00 గంటలు
- తీసుకురావాల్సినవి: ....బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు

**నిరుద్యోగ యువతకు ఇది ఒక మంచి ఉద్యోగావకాశం.....**

ఈ సమాచారాన్ని మీ స్నేహితులు, బంధువులు, అర్హులైన అభ్యర్థులతో పంచుకొని వారికి కూడా ఈ అవకాశాన్ని అందించండి. ఒక షేర్... ఒకరికి ఉద్యోగానికి దారి చూపవచ్చు!

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శుక్రవారం 07 ఆగస్టు 2026

# సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ:/ఆగస్టు 6/(జన సంఘర్షణ)

వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్‌లో నాలుగు బండ్ల నిర్మాణంలో భాగంగా తొలి బండ్‌కు సంబంధించిన రెండు స్లూయిస్‌లు (తూములు) పూర్తిగా నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. ఈ నిర్మాణాల వల్ల గతంలో సిద్దాపూర్ చెరువులో నిల్వ ఉండే నీటి పరిమాణంతో పోలిస్తే ప్రస్తుతం దాదాపు రెట్టింపు స్థాయిలో నీటిని నిల్వ చేసే అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే కట్ట ఎత్తు సుమారు ఐదు మీటర్లు పెరగడంతో రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

**రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే....**

సిద్దాపూర్ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు ఆయకట్టు పరిధిలోని రైతులకు వానాకాలం, వేసవి పంటలకు అవసరమైన సాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతో సాగునీటి సమస్యలు తీరడంతో రైతులు ఆనందంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా.... ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తయిన అనంతరం సుమారు 10 వేల ఎకరాలకు శాశ్వత సాగునీటి సౌకర్యం లభించి, వేలాది రైతు కుటుంబాల జీవనోపాధి మరింత బలోపేతం అవుతుందని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

**సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం.....**

రైతుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతోంది. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుండగా, రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వ్యవసాయం




మరింత అభివృద్ధి చెందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడనుంది.

# సల్ల ఆశన్న అంత్యక్రియల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

నిజాంసాగర్/, ఆగస్టు 6:/(జన సంఘర్షణ)



నిజాంసాగర్ మండలానికి చెందిన సల్ల ఆశన్న అకాల మరణం పట్ల కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆశన్న నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆశన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఏలే మల్లికార్జున్, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. దివంగత ఆశన్న ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశన్నకు తుది వీడ్కోలు పలికారు.

# తల్లిపాలే బిడ్డకు తొలి టీకా... జీవితానికి శ్రీరామరక్ష....

❑ **సాలూర రైతువేదికలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు....**

సాలూర, /ఆగస్టు 6:/(జన సంఘర్షణ)

నవజాత శిశువు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు తల్లిపాలే తొలి రక్షణ కవచమని సాలూర మండల వైద్యాధికారి డాక్టర్ విద్యా సాగర్ పేర్కొన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే ఇచ్చే ముర్రుపాలు సహజసిద్ధమైన తొలి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని ఆయన సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సాలూర మండల కేంద్రంలోని రైతువేదికలో ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశు ఆరోగ్యం, పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. సీడీపీవో నందిని మాట్లాడుతూ.. శిశువు పుట్టిన మొదటి ఆరు నెలల వరకు మంచినీళ్లు కూడా ఇవ్వకుండా కేవలం తల్లిపాలే అందించాలని, అనంతరం తగిన పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల పిల్లల ఎదుగుదల, మేధో వికాసం మెరుగుపడుతుందని వివరించారు. ఎంపీడీవో నర్సయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఇంటికీ చేరవేయడంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరింత చొరవతో పనిచేయాలని సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన బాల్యాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు గంగావేణి, శృతి, హెల్త్ సూపర్వైజర్ సాయికుమార్, అంగన్‌వాడీ టీచర్లు గోదావరి, మాధవి, సునీత, సత్య, గంగామణి, సరోజతో పాటు వివిధ గ్రామాల తల్లులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. "తల్లిపాలే శిశువుకు తొలి టీకా..





ప్రతి తల్లి ప్రేమతో అందించే అమృతం. ఆరోగ్యవంతమైన తరానికి తల్లిపాలే బలమైన పునాది." ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

కోటగిరి, /ఆగస్టు 6: /(జన సంఘర్షణ)



తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని కోటగిరి మండల కేంద్రంలో గురువారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు తేల్లా రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించి, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజానికి చెందిన ఆయన జీవితం, ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. జయశంకర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడి చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు గగన్, నజీర్, ఉమాకాంత్, గంగాప్రసాద్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్ప సంతోష్, విశ్వకర్మ సంఘం నాయకులు గంగాధర్, వడ్ల శ్యాంసుందర్, వేణు, రాజు, రాములు, లక్ష్మణ్, గజేందర్, కమ్మరి రమేష్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు ఆకాంక్షించారు.

# కోటగిరిలో ఘనంగా ప్రజా గాయకుడు, ప్రజాకవి గద్దర్ మూడో వర్ధంతి

కోటగిరి, /ఆగస్టు 6/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పీఎస్ ఇన్‌చార్జి సోంపూర్ పోచిరాం మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాయుద్ధ నౌక, ప్రజా గాయకుడు, ప్రజాకవి గద్దర్ మూడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోంపూర్ పోచిరాం మాదిగ మాట్లాడుతూ.. గద్దర్ తన ఆట, పాటలతో తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహోన్నత ప్రజా కళాకారుడని కొనియాడారు. ఆయన గానం చేసిన "పొడుస్తున్న పొద్దు మీద..." వంటి ఉద్యమ గీతాలు తెలంగాణ సమాజంలో చైతన్యాన్ని నింపి, రాష్ట్ర సాధన ఉద్యమానికి విశేష స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గద్దర్ సామాజిక న్యాయం కోసం తన గళాన్ని వినిపించారని, తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ప్రజా ఉద్యమాలకు ఆయన అందించిన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పేగు లాలయ్య మాదిగ, కన్నం శ్రీనివాస్ మాదిగ, అశోక్ మాదిగ, బోధ్ర సాయిలు మాదిగ, కన్నం నితిన్ మాదిగ, పోశెట్టి మాదిగతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



# కొటగిరి గ్రామ ప్రజలకు ఊరు పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెల్ల రవికుమార్

కొటగిరి,/ ఆగస్టు 6: /(జన సంఘర్షణ)







కొటగిరి గ్రామ ప్రజలకు, గ్రామ శ్రేయోభిలాషులకు, దేశ విదేశాల్లో నివసిస్తున్న ప్రతి కొటగిరి వాసికి ఊరు పండుగ సందర్భంగా కోటగిరి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెల్ల రవికుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఊరు పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, గ్రామ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని, గ్రామదేవతల కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ఊరు పండుగను ఘనంగా జరుపుకుని, గ్రామ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కొటగిరి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రజలందరూ ఆనందం, శాంతి, సౌభాగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతూ మరోసారి ఊరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న హసన్పల్లీలో అన్నాభావు సాఠే విగ్రహావిష్కరణ

❑ **ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ..**

కామారెడ్డి,/ ఆగస్టు 6:/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం హసన్పల్లీ గ్రామంలో సాహిత్య సామ్రాట్, లోక్‌షాహిర్ అన్నాభావు సాఠే నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ నక్కేవార్ దత్తు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని మంద కృష్ణ మాదిగ నివాసంలో ఎంఆర్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యేల్ మాదిగ నేతృత్వంలో, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఆధ్వర్యంలో సర్పంచ్ నక్కేవార్ దత్తు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దత్తు మాట్లాడుతూ.. మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించడం అంటే వారి ఆశయాలు, త్యాగాలు, సమాజానికి చేసిన సేవలను భావితరాలకు గుర్తు చేయడమేనని అన్నారు. అన్నాభావు సాఠే చూపిన సమానత్వ భావన, సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు నక్కేవార్ లాలు, బక్కావార్ సాయిలు, నక్కేవార్ మారుతి, సాయినాథ్, బోయి సతీష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

❑ **కాసుల బాలరాజ్**


బాన్సువాడ, /ఆగస్టు 6 /(జన సంఘర్షణ)




తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు నేటికీ ప్రతి తెలంగాణ వాసికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంతోనే తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ సార్ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణం, సమగ్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## వారు నాటుతున్నారు... వీరు నరికి వేస్తున్నారు!

- బాన్సువాడ నియోజకవర్గంలో అవెన్యూ ప్లాంటేషన్ దుస్థితి...
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



నిజామాబాద్ బ్యూరో/ఆగస్టు 6/(జన సంఘర్షణ)

తెలంగాణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గత ప్రభుత్వ హయాంలో భారీ వ్యయంతో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టి గ్రామాల నుంచి ప్రధాన రహదారుల వెంట లక్షలాది మొక్కలను నాటారు. నేడు ఆ మొక్కలు మహావృక్షాలుగా మారి పర్యావరణానికి ఊపిరిగా నిలుస్తున్న వేళ, వాటినే విచక్షణారహితంగా నరికివేస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బాన్సువాడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చెట్లను ట్రాన్స్కో అధికారులు, కొందరు ప్రైవేట్ వ్యక్తులు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో నరికివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్లను కాపాడాల్సిన గ్రామపంచాయతీలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు మాత్రం మౌనంగా ఉండడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లా బైరాపూర్ నుంచి పోతంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై దాదాపు మూడు కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్ చెట్లను నరికివేయడం స్థానికులను కలిచివేసింది. ఇదే పరిస్థితి బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులోనూ కనిపిస్తోందని, రైస్ మిల్లుల వద్ద విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందనే పేరుతో చెట్లను తొలగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, విద్యుత్ స్తంభాలను చెట్లకు దూరంగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, చెట్ల మధ్యగానే స్తంభాలు ఏర్పాటు చేసి ఇప్పుడు వాటినే తొలగించడం సరికాదని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు జూకల్, ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, ఎడపల్లి, రెంజల్, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, కామారెడ్డి రూరల్, గాంధారి తదితర ప్రాంతాల్లో అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా అనేక చోట్ల మొక్కలు ఎండిపోయి, గోతులు మాత్రమే మిగిలిపోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆవేదన.....**

"ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నాటిన చెట్లను కాపాడాల్సిన అధికారులు చూస్తూ.. ఉండిపోతున్నారు. ఒకవైపు మొక్కలు నాటాలని ప్రచారం చేస్తూ, మరోవైపు పెరిగిన చెట్లను నరికివేయడం ఎంతవరకు సమంజసం? పచ్చదనాన్ని పరిరక్షించడం ప్రతి శాఖ బాధ్యత. అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా చెట్ల నరికివేతను అడ్డుకుని, అవెన్యూ ప్లాంటేషన్‌ను రక్షించాలి" అని ప్రజలు మండిపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, చెట్ల నరికివేతకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి..

- మొబైల్ వ్యసనానికి దూరంగా ఉంటే భవిష్యత్తు బంగారం.
- సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి.
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)

విద్యార్థులు చిన్న వయస్సు నుంచే జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని,దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సూచించారు. గురువారం మెదక్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన మొక్కల పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో విజయం సాధించేందుకు ప్రతిభతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని అదనపు ఎస్పీ తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకునే మంచి అలవాట్లు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని చెప్పారు. తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, అందుకు అవసరమైన విద్య, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని విద్యార్థులునియంత్రించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, అనవసర వీడియోలతో సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ఈరోజు మనం చేసే చిన్న త్యాగమే.. రేపటి మన విజయానికి పునాది" అని చెప్పారు. మొబైల్‌కు కొంతకాలం దూరంగా ఉండటం వల్ల కలిగే చిన్న అసౌకర్యాన్ని భరిస్తే.. లక్ష్యాన్ని సాధించి జీవితాంతం సంతోషంగా, గర్వంగా జీవించవచ్చని తెలిపారు. మొబైల్‌లో గడిపే సమయాన్ని చదువు, నైపుణ్యాల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని హెచ్చరించారు. ఓటిపిలు,పాస్‌వర్డ్‌లు,బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దన్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత ఫొటోలు, వివరాలను పంచుకోవద్దని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, చదువు, భవిష్యత్తును దెబ్బతీస్తుందని అదనపు ఎస్పీ అన్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఎస్ఐలు నారాయణ, నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు భారీ జనసందోహం

- కవిత
- బీసీలకు 50% రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది

హైదరాబాద్/, ఆగస్టు 6:/(జన సంఘర్షణ)

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ"లికు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సభలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొని సామాజిక న్యాయం, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు తదితర వర్గాల హక్కులపై విస్తృతంగా ప్రసంగించారు. కవిత మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేస్తున్నానని, బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లును వచ్చే బడ్జెట్ సమావేశాల లోపు ఆమోదించి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. తాను బీసీల కోసం మాట్లాడితే తన పుట్టుకను ప్రశ్నిస్తూ విమర్శలు చేస్తున్నారని, అయితే "నా పుట్టుక నా చేతిలో లేదు... కానీ ఎవరి కోసం పనిచేయాలో నిర్ణయించుకోవడం నా చేతుల్లోనే ఉంది" అని వ్యాఖ్యానించారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సాహూ మహారాజ్, గౌతమ బుద్ధుడు వంటి మహనీయుల ఆలోచనలు సామాజిక మార్పుకు మార్గదర్శకాలని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమం అనంతరం సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ఉద్యమం అవసరమని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సభలో పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రదానం చేయడం, ప్రొఫెసర్ జయశంకర్‌కు పద్మవిభూషణ్ ఇవ్వడం, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఆదివాసీలకు అటవీ హక్కులు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగుల హక్కులు, సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన సంకల్ప సభలు నిర్వహించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని,





అవసరమైతే దేశ రాజధాని ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కవిత వెల్లడించారు. ఈ సభ సామాజిక న్యాయ సాధన దిశగా కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

- జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్.
- తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



ఉత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద శంకరంపేట్ తాసిల్దార్ కార్యాలయంలోకలెక్టర్ ప్రతిమా సింగ్ ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందరికి ఆదర్శప్రాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతి కుమార్, ఆర్ ఐ నాగరాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ పట్టణములో తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబిత పర్యటన

- క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమ పథకాలపై సమీక్ష.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబిత గురువారం మెదక్ జిల్లా కేంద్రములో పర్యటించారు. ఈ సందర్భంగా సిఎస్ ఐ చర్చ్ సందర్శించారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ చేరుకొని డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ తో సమావేశమయ్యారు. క్రిస్టియన్ మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందించే రూ.50 వేల ఆర్థిక సాయం, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల స్థితిని సమీక్షించారు. అలాగే క్రిస్టియన్ మైనార్టీలకు పంపిణీ చేయనున్న స్కూటీల (ద్విచక్ర వాహనాల) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ 83వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మైనార్టీ సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ చైర్మన్ సూఫీ, జిల్లా మైనార్టీ ఇన్‌చార్జి అధికారి ఉపేందర్, ఆపరేటర్ ఫసీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు తెలంగాణకు దిక్సూచి

- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, మహోన్నత మేధావి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలో జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తిత్వం జయశంకర్ సార్‌దని కొనియాడారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఆయన కలలు కన్న అభివృద్ధి, సమాన అవకాశాలు, గ్రామీణ ప్రగతి, విద్యా వికాసం, యువత సాధికారత దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. జయశంకర్ సార్ చూపిన మార్గం భావితరాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనిపిలుపునిచ్చారు. అంబేద్కర్ వివేకానంద ఆశయాలతో సమాజ నిర్మాణం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావురామాయంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాల ప్రతిష్ఠకు భూమిపూజ నిర్వహించిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య ద్వారా సమాజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వామి వివేకానంద యువతకు ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆశయాలను ఆచరిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అంబేద్కర్ బోధించిన రాజ్యాంగ విలువలు, వివేకానంద సందేశించిన మానవతా భావాలు ప్రతి ఇంటికీ చేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ మహనీయుల విగ్రహాలు భావితరాలకు స్ఫూర్తి కేంద్రాలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి – మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం – ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు. నిజాంపేట్ మండలం నందగోకుల్ గ్రామంలో నూతన మహిళా భవనం, గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.గ్రామాల్లో నాణ్యమైన మౌలిక వసతులు, తాగునీరు,రహదారులు, పారిశు ద్ధ్యం,విద్య,ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా భవనాలు మహిళల సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.గ్రామపంచాయతీ భవనాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల ఆశయాలే మా పాలనకు మార్గదర్శకం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,





పట్టణాలు – గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మహిళా సంక్షేమం, యువత ఉపాధి వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టేందుకు నిరంతరం శ్రమిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

- పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి.
- విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.
- కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి,
- పెద్ద శంకరంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)

భూభారతి పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పెద్ద శంకరంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి మొదటిగా తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి పెండింగ్ దరఖాస్తులపై చర్చించిన అనంతరం, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు తాసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూ భారతి,రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిపరిష్కరించాలన్నారు, మీ సేవలో వచ్చిన దరఖాస్తులను దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం కేజీబీవీ సందర్శించి పాఠశాలలోని వంటశాల (కిచెన్), తాగునీటి సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై అధికారులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న విద్య, వసతి, ఆహారం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.తరగతి గదులలో విద్యార్థినిల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారువిద్యార్థుల ఆరోగ్యం, పోషణకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించిన మెనూ ప్రకారం కచ్చితంగా పోషకాహారాన్ని సకాలంలో అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.తదుపరి బుజ్రాన్ పల్లి లో గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి అనంతరం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి వద్ద ఇంకుడు గుంతకు గ్రామ సర్పంచ్ ఎంపీడీవో తాసిల్దార్ గారితో కలిసి శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ పరిశీలించారు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని వివరించారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ,ఎంపీడీవో క్రాంతి కుమార్,కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రామాయంపేట పట్టణంలో సిద్దిపేట రోడ్డు కూడలిలో విగ్రహావిష్కరణ కార్యక్రమం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)





మెదక్ జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి ఆధ్వర్యంలో పట్టణ సంఘం ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొనడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రామయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు,కౌన్సిలర్లు డాకిస్వామి, దేవుని రంజిత్, గుగులోతు రవి, చింతల యాదగిరి, పుట్టి సందీప్, బైరం కుమార్, కొక్కో ప్రవీణ్ కుమార్, పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ యాదగిరి, యాదగిరి, చింతల స్వామి, నాయకులు బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం, పట్టణ అధ్యక్షుడు పర్చంటి రాము,పిట్ల శ్రీశైలం తో పాటు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పూనారవి చారి, మెదక్ పట్టణ అధ్యక్షుడు ఏలేశ్వరం బ్రహ్మచారి, వేణు చారి, మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ దయాచారి, ఇతర నాయకులు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రామకృష్ణ చారి, ప్రధాన కార్యదర్శి సరాఫ్ ప్రశాంత్ చారి, ఉపాధ్యక్షుడు పూన రవీందర్ చారి, కోశాధికారి మైలవరం వేణు చారి, సహాయ కార్యదర్శి రాయరపు కిరణ్ చారి, హెల్ది భాస్కర్ చారి, ఎల్ది లక్ష్మీనారాయణ, రంగాల ముకుందంచారితో పాటు రాష్ట్ర కార్యదర్శి నెమలి శ్రీనివాస్ చారి తో పాటు వివిధ కుల సంఘ నాయకులు పెద్దలు కార్యవర్గ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సుంకోజు దామోదర్ చారి మాట్లాడుతూ ఏదైతే జయశంకర్ సార్ కలలుగన్నాడు అట్టి కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన అడుగుజాడలో తెలంగాణ నడవాలని ఆయన కోరిక ప్రకారం సబ్బండ వర్ణాలకు అందరికీ న్యాయం జరగాలని కోరడం జరిగినది సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా జయంతి శు భాకాంక్షలు తెలియచేయడం జరిగినది.

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

- మొబైల్ వ్యసనానికి దూరంగా ఉంటే భవిష్యత్తు బంగారం.
- సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి.
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 6(జన సంఘర్షణ)

విద్యార్థులు చిన్న వయస్సు నుంచే జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. గురువారం మెదక్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన మొక్కల పెంపకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.జీవితంలో విజయం సాధించేందుకు ప్రతిభతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని అదనపు ఎస్పీ తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకునే మంచి అలవాట్లు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని చెప్పారు. తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, అందుకు అవసరమైన విద్య, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని విద్యార్థులునియంత్రించుకోవాలని సూచించారు.సోషల్ మీడియా,ఆన్‌లైన్ గేమ్స్, అనవసర వీడియోలతో సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ఈరోజు మనం చేసే చిన్న త్యాగమే. రేపటి మన విజయానికి పునాది” అని చెప్పారు. మొబైల్‌కు కొంతకాలం దూరంగా ఉండటం వల్ల కలిగే చిన్న అసౌకర్యాన్ని భరిస్తే.. లక్ష్యాన్ని సాధించి జీవితాంతం సంతోషంగా, గర్వంగా జీవించవచ్చని తెలిపారు. మొబైల్‌లో గడిపే సమయాన్ని చదువు, నైపుణ్యాల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని హెచ్చరించారు.

ఓటిపిలు,పాస్‌వర్డ్‌లు,బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దన్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత ఫొటోలు, వివరాలను పంచుకోవద్దని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, చదువు, భవిష్యత్తును దెబ్బతీస్తుందని అదనపు ఎస్పీ అన్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి



పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఎస్ఐలు నారాయణ,నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ మన యాదిలో వుంటారు..

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



ప్రొపెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించరు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ సార్ ఉద్యమ నాయకుడిగానే కాకుండా తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు. జయశంకర్ సార్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆయన ఆలోచనలు, రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.విద్య, జ్ఞానం ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న సార్ సిద్ధాంతాలను అందరం ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియపై ఆర్‌డీఓ పరిశీలన

- రాజకీయ పార్టీలతో సమావేశం, గ్రామసభ నిర్వహణ

పోతంగల్ మండలం, కరేగావ్, /ఆగస్టు 6:/(జన సంఘర్షణ)

**పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ.....**



ప్రక్రియలో భాగంగా పోతంగల్ మండలంలోని కరేగావ్ గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు నం. 9, 10లను రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల విలీనంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థుల సమక్షంలో గ్రామసభ నిర్వహించి, పోలింగ్ కేంద్రాల విలీన ప్రతిపాదనపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు తెలిపిన సూచనలు, అభిప్రాయాలను అధికారులు శ్రద్ధగా నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను.... మరింత బలోపేతం చేయడంతో పాటు ఓటర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో యంగ్ డైనమిక్ డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వారి ప్రత్యేక చొరవతో మెదక్ పట్టణంలోని 13వ వార్డులో రూ.1 కోటి 6 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం. అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదు. ప్రజల జీవితాల్లో కనిపించే మార్పు. మెదక్ పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ,నాణ్యమైన రహదారులు,డ్రైనేజీలు,వంటి మౌలిక సదుపాయాలను అందించడం మా బాధ్యత” అని అన్నారు.13వ వార్డు ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మెదక్ అభివృద్ధి కోసం డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్ చెదల్ సంధ్య నవీన్ కుమార్, అస్తరుగల్ల బాలరాజ్, రాజశేఖర్, అరుణ, సిద్ధిరాములు, కో-ఆప్షన్ సభ్యురాలు అనూష తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

శుక్రవారం
07 ఆగస్టు 2026

# రామాయంపేట వై జంక్షన్ ఫ్లైఓవర్‌కు పరిపాలన అనుమతులు

- త్వరలో టెండర్ పూర్తి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం.
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కృషి ఫలితం.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)

రామాయంపేట వై జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు చేసిన నిరంతర కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.47 కోట్లకు పైగా నిధులు మంజూరు. చేయడంతో పాటు తాజాగా పరిపాలన అనుమతులు కూడా జారీ కావడం రామాయంపేట ప్రజలకు ఎంతో ఆనందదాయకమైన విషయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ఒక ప్రకటనలో తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా రామాయంపేట వై జంక్షన్ వద్ద తరచూ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని,ఈ ప్రమాదాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమయ్యాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజా పోరాటం నిర్వహించిందని,ఈ అంశాన్ని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని సాధించారని తెలిపారు. ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభించాయని, మరో రెండు మూడు రోజుల్లో టెండర్ ప్రక్రియ కూడా పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వెల్లడించారని చెప్పారు. అలాగే ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగంగా ప్రారంభించి,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎంపీ ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే క్రమంలో కొందరు స్వప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమనే సంకల్పంతో ఎంపీ రఘునందన్ రావు వెనుకడుగు వేయకుండా నిరంతరం కృషి చేసి ఈ ప్రాజెక్టును మంజూరు చేయించారని కొనియాడారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే రామాయంపేట వై జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గడంతో పాటు వాహనదారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ ప్రాజెక్టు రామాయంపేట అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి తన నిబద్ధతను ఈ ప్రాజెక్టు ద్వారా



చాటిచెప్పిందని అన్నారు. ఈ సందర్భంగా రామాయంపేట ప్రజల తరఫున, భారతీయ జనతా పార్టీ తరఫున మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు గారికి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాగి రాములు పేర్కొన్నారు.

# భద్రాచలం-వాజేడు రహదారికి మోక్షం కల్పించండి

- వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి: ఏపీ ఆర్‌అండ్‌బీ మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- 100 కి.మీ. ప్రయాణానికే మూడు గంటలు.. ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మల
- రహదారి పై స్పందించిన తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, ఆగస్టు06(జనసంఘర్షణ ):

భద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్‌అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని, అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు. ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై మంత్రి జనార్దన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భద్రాచలం-వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. భద్రాచలం నుంచి ఏటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఏటపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాద్రి డివిజన్ పరిధిలో రూ.67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు. సుబ్బంపేట



నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ.44 కోట్లతో నిర్మించనున్నారు. మొత్తం 112.6 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.115.28 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది.ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ చీఫ్ ఇంజినీర్ బీవీ రావు పర్యవేక్షించనుండగా, భద్రాచలం, ములుగు ఈఈలు క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించనున్నారు.ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు.

# శ్రీ గణేష్ ఆటో యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షుడు మృతి పోరాటాలకు తీరని లోటు

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 06(జనసంఘర్షణ):

శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సంతాప సూచికగా భారీ ర్యాలీ తో ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ గణేష్ ఆటో యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షులు తెల్లమల్ల అజయ్ కుమార్ మృతి సిఐటియు పోరాటాలకు ఆటో యూనియన్ కు తీరని లోటని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు పామర్ బాలాజీ తెలిపారు. తెల్లమల్ల అజయ్ కుమార్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు చర్ల మండలంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెల్లమల్ల అజయ్ కుమార్ కృషి చేశారని తెలిపారు అందరితోటి స్నేహభావంతోటి వ్యవహరిస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పాటుపడిన అజయ్ కుమార్ మరణం ఆటో కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు తీర్చలేని లోటని పేర్కొన్నారు తేగడ గ్రామంలో అజయ్ కుమార్ భౌతిక దేహాన్ని సందర్శించి సిఐటియు జండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు అజయ్ కుమార్ ఆటో యూనియన్ నాయకుడిగా మాత్రమే కాకుండా సిపిఎం పార్టీ సానుభూతిపరుడుగా ఉన్నారని సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికుల పట్ల నిర్వహించిన అనేక ఆందోళన పోరాటాలలో ఆజయ కుమార్ చురుకుగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం చర్ల మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో అజయ్ కుమార్ ఏకమైన పాత్ర



పోషించేవాడని గుర్తు చేశారు శ్రీగణేష్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఉంటూ గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందటం చర్ల మండల ఆటో కార్మికులను దుఃఖసాగరంలో ముంచింది ఆయన మృతికి సంతాపంగా మండలంలో ఆటోలు బంద్ పాటించి చర్ల నుంచి త్యాగడవరకు ర్యాలీ నిర్వహించి తెల్లమల్లా అజయ్ కుమార్ కు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల కార్యదర్శి నాగరాజు, మండల నాయకులు ధనసరి సంపత్, తులసీరామ్, నాయకులు సీతారాములు,




దొంతు ప్రసాద్, పోతురాజు, వల్ల పోగు విజయ్, సంజీవ్, సిఐటియు మండల కమిటీ సభ్యురాలు, ఎం విజయశీల తదితరులతోపాటు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో గుంపెల్లగూడెం గ్రామం - అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



అభివృద్ధి రథాన్ని ముందుకు నడిపిస్తున్న గుంపెల్లగూడెం గ్రామ సర్పంచ్ శ్రీమతి కృష్ణవేణి, వీరబాబు ఆధ్వర్యంలో ఈరోజు గ్రామంలోని అంతర్గత రోడ్డుకు సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాపారావు, చారి, మాల్సూర్, మియాపూర్ శ్రీను, రామకృష్ణ, లక్ష్మీనర్సయ్య చారి, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలను ఆ వార్డు ప్రజలు అభినందిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కొనసాగాలని ప్రజలు ఆకాంక్షించారు.

# దిశదిన ఖర్మకు 100 కిలోల బియ్యం అందజేత

- ఎమ్మెల్యే అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ సేవాభావం

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



సింగరేణి మండలంలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి తూలిస్య తండాకు చెందిన గుగులోత్ బుజ్జి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దిశదిన ఖర్మ సందర్భంగా ఎమ్మెల్యే అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎస్.ఎన్. నాయక్, కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా వెంకటేశ్వర్లు, వాంకుడోత్ లక్ష్మణ్, చింత రాధాకృష్ణ, తోటమల్ల వెంకటేశ్వర్లు, భూక్యా కాసన్న, భూక్యా రాములు, తోటమల్ల ప్రవీణ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి కృషి

- పరిసరాల పరిశుభ్రత, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో జయంతి వేడుకలతో పాటు పరిశుభ్రత, పోషకాహారం, ప్రజారోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పరిధిలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన మంచినీటిని వినియోగించాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, భూలి, మహేష్, నాగేశ్వరరావు, కిషన్, నాయకుడు ఈర్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు, పంచాయతీ సిబ్బంది రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

- సీఐ తులసి రామ్

కడప ఆగస్టు 6 జన సంఘర్షణ) న్యూస్

కడప నగరం శ్రీ చైతన్య కళాశాల ఎన్జీవో కాలనీ లో కడప ట్రాఫిక్ సీఐ తులసి రామ్ ఆధ్వర్యంలో గురువారం 'రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ట్రాఫిక్ సీఐ తులసి రామ్ హాజరై 200 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్ ప్రపంచంలో ఎప్పుడు ప్రారంభమైంది, ప్రస్తుతం ఉన్న సిగ్నల్ విధానం, రెడ్-ఎల్లో-గ్రీన్ లైట్ల అర్థం గురించి వివరించారు. హెల్మెట్ ధరించండి, అతివేగం తగ్గించండి, సిగ్నల్ జంప్ చేయవద్దు" అని విద్యార్థులకు సూచించా రు. సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.ఈ కార్యక్ర మంలో కళాశాల డీన్, బి నాగరాజు ప్రిన్సిపల్, సుభాష్ ఏవో, మల్లికార్జున స్వామి సీనియర్ లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలని కడప ట్రాఫిక్ సీఐ తులసి రామ్ పిలుపునిచ్చారు.

# క్లాస్ రూమ్స్ వర్షపు నీళ్లు

- మౌలిక వసతులపై ఆరా తీసిన జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



ఇటీవల వర్షాల కారణంగా పాఠశాల తరగతి గదులలోకి వర్షపు నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామానికి చెందిన జియ్యారి మల్లేశం జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య దృష్టికి తీసుకెళ్లడంతో, గురువారం సీఈఓ మక్తా భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నంత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, భవనాల పరిస్థితి, పైకప్పు లీకేజీలు, వర్షపు నీటి సమస్య, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలుపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల విద్యకు అనుకూల వాతావరణం ఉండేలా చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు వాతావరణం ఎలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పవన్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ఉద్యమ స్ఫూర్తిదాతకు ఘన నివాళులు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



ప్రత్యేక రాష్ట్రనికోసం తొలి దశ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫేసర్ జయ శంకర్ సారు 83వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన విశ్వకర్మ జేఏసీ సభ్యులు మెదక్ పట్టణంలోని ప్రొఫెసర్ ఆచార్య కె.జయశంకర్ సార్ 83వ జయంతి సందర్భంగా విశ్వకర్మ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా సంగయ్య చారి మాట్లాడుతు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ జీవితాంతం తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారని తొలి దశ ఉద్యమం నుండి మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు వెన్నంటి వుండి ఉద్యమని ముందుకు నడిపించారని చెప్పారు. స్వరాష్ట్ర ఆకాంక్షతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను ఏకం చేశారని స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు జయ శంకర్ సారుని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటు ఆయన చూడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహచారి, లక్ష్మణా చారి నవీన్ చారి, యాదగిరి చారి, సత్యనారాయణ చారి, శ్రీనివాస్ చారి సాయిలు చారి, శ్రీనివాస్ చారి,విశ్వకర్మ ఉద్యోగ జేఏసీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పైన పట్టణ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, ఆగష్టు 06(జనసంఘర్షణ):




భద్రాచలం అశోక్ నగర్ కాలనిలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, సూచనలతో 11వ వార్డ్ మెంబర్ భూక్యా సుశీల ఆధ్వర్యంలో,నిత్యం కాలనీలో పర్యవేక్షిస్తూ, డ్రైన్ పూడికలు, కాలువలు తీయడం జరిగింది. కాలనిలో ఉన్న ప్రతి సమస్యలను తెలుసుకుంటూ వర్షాకాలం వర్షలు సమీపిస్తున్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెత్తాచెదారం ఇంట్లో ఏమైనా ఉంటే నేరుగా గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు ట్రాలీ ఆటో లో వేయాలని ఎక్కువ మురుగు నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలని దోమల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు జ్వరాల బారిన పడకుండా ఇంటి చుట్టూ బ్లీచింగ్ చల్లుకోవాలని , అలానే కాలనీలో ఎక్కడైనా వీధి లైట్లు వెలగకపోతే, కాలవలు నిండిపోయిన , ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా నన్ను సంప్రదించాలని త్వరలో ఏమ్మెల్యే నిధులు, సర్పంచ్ , వార్డ్ మెంబర్ నిధులు తో నూతన సీసీ రోడ్స్,సీసీ డ్రైన్ తప్పకుండ చేపిస్తా అని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. మీ భూక్యా సుశీల భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ 11వ వార్డు మెంబర్ తిలియజెశారు.

# జిల్లా అధికారులు హాస్టల్స్‌పై దృష్టి పెట్టాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జన సంఘర్షణ)



జిల్లాలో ఎస్సీ హాస్టళ్లను సుడిగాలి పర్యటన చెయ్యాలని యుఎస్ ఎఫ్ఐ కౌడిపల్లి మండలం వెల్మ కన్నె ఎస్సీ హాస్టల్ కు పర్మినెంట్ వార్డెన్నియమించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో ఎస్సీ హాస్టల్ విద్యార్థులు చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యుఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన యుఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో ఎస్సీ వెల్ఫేర్ సింధుకి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై రవి, జగన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ వార్డెన్లు హాస్టలలో సమయ పాలన పాటించడం లేదని అన్నారు. పిల్లలకు వాష్ రూమ్స్ బాగా లేక ఇబ్బందీ పడుతున్నారని తాగడానికి కనీసం వాటర్ లేని పరిస్థితి వుందనిమండిపడ్డారు. కిటికీలకు దోమ తెరలు లేకపోవడం వల్ల దోమలతో విష జ్వరాలతో విద్యార్థులుఅవస్థలుపడుతున్నారు. బాత్ రూమ్స్ కీ డోర్లు డోర్లు లేక పోవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్ళాలని ఆలోచన చేస్తున్నారని చెప్పారు. ఏ విషయంపై వార్డెన్స్ ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేదని కౌడిపల్లి మండలం వెల్మ కన్నె హాస్టల్ కి పర్మినెంట్ వార్డెన్ నియమించాలని కోరారు. ప్రస్తుతం వున్న ఇన్ ఛార్జ్ గా జయరాజ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుడిగాలి పర్యటన చేయాలని. విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వకుండా మెనూ పాటించని వార్డెన్లు సస్పెండ్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అజయ్ పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరిత్యా పరిస్థితికీ రైతులను ఆదుకోవాలి

- రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్ట 06(జనసంఘర్షణ):




చర్ల మండలం లో వర్ష భావంతో నష్టపోయినా రైతాంగాన్ని ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలి. ఏఐయుకేఎస్ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చర్ల మండలం సుందరయ్య కాలనీలో రైతులతో రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య సంఘం నాయకులు పాలెం నాగరాజు, ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసరి సాయన్నలు మాట్లాడుతూ,.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా జీవన భృతి 7500, ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 700 రూపాయలు, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని, పాత రుణాలు మాఫీ చేసి వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని, పంట బీమా పథకం అమలు చేయాలని రైతులకు స్వల్ప కాలిక పంటలకు విత్తనాలు,ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించాలని, చెరువులు, కుంటలు నిండని చోట ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించాలని వర్షాలకు నష్టపోయిన రైతులను అన్ని రకాల ఆదుకోవాలని వర్షాలు లేని చోట కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలెం సత్యనారాయణ, పూజిత, రమేష్,రాజు మహిళా రైతులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు తొలి టీకా... జీవితానికి శ్రీరామరక్ష

- పోతంగల్‌లో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
- పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలి - బోధన్ సీడీపీఓ నందిని

పోతంగల్। ఆగస్టు 6/(జనసంఘర్షణ)



తల్లి పాలే నవజాత శిశువుకు తొలి టీకా.. జీవితాంతం ఆరోగ్యానికి భరోసా అనే సందేశంతో నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కోటగిరి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బోధన్ ఐసీడీఎస్ సీడీపీఓ నందిని ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ తల్లులు, గర్భిణీలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు విలువైన సూచనలు చేశారు.

తల్లిపాల వారోత్సవాల సందేశాన్ని ప్రతిబింబించే అందమైన లోగోలను రూపొందించిన అంగన్‌వాడీ కార్యకర్తలను సీడీపీఓ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అనంతరం గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులు, చిన్నారులు, కుటుంబ సభ్యుల సందడితో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సీడీపీఓ నందిని మాట్లాడుతూ.. “శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వడం అత్యంత అవసరం. ముర్రుపాలు బిడ్డకు తొలి టీకాగా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతారు. తల్లిపాలు బిడ్డకు పూర్తి పోషకాహారాన్ని అందించడంతో పాటు తల్లి--బిడ్డల మధ్య ఆప్యాయ అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయి” అని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం పంపిణీ చేసే కేంద్రాలు మాత్రమే కాకుండా, తల్లి--శిశు సంక్షేమానికి అండగా నిలిచే ఆరోగ్య అవగాహన కేంద్రాలుగా పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తూ, పోషకాహార లోపాలను నివారించడంలో, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.



కార్యక్రమంలో ఏపీఎం భాస్కర్, వర్ని మండల ప్రజారోగ్య నర్సింగ్ అధికారి కృష్ణవేణి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు కొమరవ్వ, వెంకటరమణ, వార్డు సభ్యురాలు సంధ్య, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు బాలలక్ష్మి, కల్పన, సుజాత, ప్రేమలత, కృష్ణకుమారి, విజయలక్ష్మి, సాయమ్మ, కళావతి, సునీత, ప్రమీల, అనసూయ, జయశ్రీ, రజియా, స్వరూప, ఏఎన్ఎంలు శారద, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల....సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం తల్లి–శిశు ఆరోగ్యంపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించడమే కాకుండా, అంగన్‌వాడీ కార్యకర్తల సేవా తపనకు గుర్తింపునిస్తూ వారిలో మరింత ఉత్సాహాన్ని నింపింది. “తల్లిపాలే బిడ్డకు తొలి టీకా --ఆరోగ్యవంతమైన భావితరాలకు తొలి అడుగు” అనే సందేశాన్ని ఈ వేడుక ప్రతి ఒక్కరి మనసుల్లో నిలిపింది.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co